www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 6 ఆగస్టు 2025
5
అన్నమయ్య



లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం



లింగ నిర్ధారణపై అవగాహన కల్పిస్తున్న డాక్టరు

ప్రజాశక్తి-వాల్మీకిపురం: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని మండలంలోని నగిరిమడుగు డాక్టర్లు చౌదరి నయీమ్, రిచార్డ్ స్టీఫెన్ అన్నారు. మంగళవారం నగిరిమడుగు పిహెచ్‌సిలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో భాగంగా ఆశావర్కర్లకు, ఎఎన్ఎంలకు, సిహెచ్ఒలకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టంపై అవగాహన కల్పించారు. ఈ వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడ పిల్లను ఒకలాగా, మగపిల్లవాడిని ఒకలాగా చూడడం వలన ఎన్నో మనస్పర్థలు వస్తాయన్నారు. ఆడ, మగ పిల్లల మధ్య వ్యత్యాసం లేకుండా సమానంగా చూడాలన్నారు. గర్భంలో పెరిగే పిండం యొక్క లింగం ఆడ లేదా మగ అని తెలుసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఎంపిహెచ్ఇఒ రామాంజులు, సిహెచ్ఒ అమృత, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను ప్రతిఘటించాలి

- ప్రజలను అంధకారంలోకి నెట్టేందుకే బిగింపు
- నిరసనలో ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు



మదనపల్లె : స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రతిఘటించాలని, ప్రజలను, పేదలను అంధకారంలోకి నెట్టేందుకే మీటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్ ప్రారంభించిన స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలతో పాటు సెకి ఒప్పందం, అదానికి భూముల అప్పగింత వంటి విధానాలను చంద్రబాబు కూడా కొనసాగించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరి ప్రభుత్వాలకు తేడా ఏముందో చెప్పాలని నిలదీశారు. ప్రధాని నరేంద్రమోడీ చేతిలో ఇద్దరూ కీలుబొమ్మలుగా మారి కార్పొరేట్ శక్తులకు దాసోహమంటున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలకొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి నారా లోకేష్ అధికారంలోకి రాగానే మాట మార్చి మీటర్లను బిగంచడం ఏంటని విమర్శించారు. స్మార్ట్ మీటర్లపై అదానికి టిడిపి లొంగిపోయిందని, సెకి ఒప్పందానికి ఈ ప్రభుత్వం కొమ్ము కాస్తుందన్నారు. దేశంలో ట్రూడౌన్ పేరుతో ఛార్జీలను తగ్గిస్తున్నామని ప్రజల్లో భ్రమ కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను ఆదాని హబ్ గా మార్చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలతో ఓట్లు వేయించుకున్న వైసిపి, టిడిపి ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు సాంబశివ మాట్లాడుతూ అదానితో జరిగిన సెకి ఒప్పందం ఘోరమని, ఏ రాష్ట్రంలోనూ ఇలా జరగలేదన్నారు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సంస్కరణలు రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. పార్లమెంట్‌లో ఆమోదం లేకుండా వీటిని ఎలా అమలు చేస్తారని నిలదీశారు. కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి హరీంద్రశర్మ, సిపిఎం నాయకులు నరసింహ, జయబాబు, రామకృష్ణ, నాగరాజు, సిపిఐ నాయకులు తిరుమల, ముబారక్ పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : విద్యుత్ వినియోగదారులకు డిస్కంలు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని, వినియోగదారులపై మోపిన ట్రూ అప్, ఎఫ్‌పిపిసిఎ భారాలను రద్దు చేయాలని, డిమాండ్ చేస్తూ అసిస్టెంట్ డివిజనల్ విద్యుత్ ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ విధానాలనే చంద్రబాబు ప్రభుత్వం కొనసా గిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం అందుబాటులో ఉన్న టౌన్ సబ్ డివిజన్ అధికారి బాల సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నాగిపోగు పెంచలయ్య, మండల సహాయ కార్యదర్శి నగిరిపాటి ఆనంద్, ఎపి రైతు సంఘం మండల కన్వీనర్ సి.సుభాన్, నాయకులు నవీన్, గోవర్ధన్, కేశవులు, శంకర్, పవన్, వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.లతీఫ్ పాల్గొన్నారు.



రైల్వేకోడూరు : నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

జడ్‌పిటిసి ఉప ఎన్నిక
బరిలో 22 మంది

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ
ఒంటిమిట్టలో కృష్ణారెడ్డి, ఇరగంరెడ్డి
పులివెందులలో లత, హేమంత్‌రెడ్డి నువ్వానేనా

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో జడ్‌పిటిసి ఉప ఎన్నికల పోరు ఖాయమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఒంటిమిట్ట, పులివెందుల ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల దగ్గర నుంచి స్క్రూటినీ వరకు ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ఎవరో తెలియని పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. మంగళవారం నామినేషన్ల స్క్రూటినీ ముగియడంతో ఎన్నికల పోరులో స్పష్టత వచ్చింది. ఒకటి నుంచి నేటి వరకు పులివెందుల జడ్‌పిటిసి స్థానానికి 12 నామినేషన్లు, ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానానికి 21 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉపసంహరణ ముగిసిన అనంతరం పులివెందులకు 11, ఒంటిమిట్టకు 11 నామినేషన్లు తుదిజాబితాలో నిలిచాయి. ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపి అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఎన్నికల ప్రచారం నువ్వానేనా అనే రీతిలో సాగుతోంది. ఇప్పటివరకు అధికార టిడిపి ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఎన్నికల బరిలో బాలారిష్టాలను ఎదుర్కొంటోంది. ముగ్గురు టిడిపి నేతలైన మాజీ ఎమ్మెల్సీ బత్యాల, యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు మధ్య టిడిపి ముక్కోణపు రాజకీయాలు నడుస్తున్న సంగతి తెలిసిందే.

ఎన్నికల పోరు షురూ!

టిడిపి అధిష్టానం తమ అభ్యర్థిగా ముద్దు కృష్ణారెడ్డిని బరిలో నిలిపింది. టిడిపి, వైసిపి మధ్య పోరు ఖాయమైంది. ప్రత్యర్థి వైసిపి నాయకత్వం ఎన్నికల ప్రచారం, ఎన్నికల వ్యూహాలను, రాజకీయ ఎత్తుగడలను, డబ్బు, మద్యం తదితర అంశాల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. పులివెందుల టిడిపి జడ్‌పిటిసి అభ్యర్థి మారెడ్డి లత, వైసిపి అభ్యర్థి హేమంత్‌రెడ్డి మధ్య నువ్వానేనా అనే రీతిలో ప్రచారం హోరెత్తిస్తోంది. ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఎన్నికల ప్రచారం, వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడల అంశాల్లో టిడిపి వెనుకబడినట్లు కనిపిస్తోంది.

సమష్టి పోరు సాగించేనా!

రాబోయే వారం రోజుల వ్యవధిలో అధికార టిడిపి తనదైన మార్కును చూపించగలిగితేనే ప్రయోజనం ఉంటుందనే వాదన వినిపిస్తోంది. టిడిపికి చెందిన ముగ్గురు నాయకులు సమష్టిగా ఎన్నికల ప్రచారం దగ్గర నుంచి ఎన్నికల వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలను రచించాల్సి ఉంది. ఇప్పటికే ప్రత్యర్థి వైసిపి గ్రామీణులను ప్రలోభాలకు కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రత్యర్థికి ధీటుగా టిడిపి ఎన్నికల వ్యూహాలు, ప్రలోభాలను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అఖండ మెజార్టీతో గెలిపించాలి : 'మండిపల్లి'

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

మండలంలోని మంటపంపల్లికి చెందిన అడ్డలూరు ముద్దు కృష్ణారెడ్డికి అభ్యర్థిగా ప్రకటిస్తూ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు రవాణా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా టిడిపి బి ఫారం అందజేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తల కోరిక మేరకే అధిష్టానం ముద్దు కృష్ణా రెడ్డిని ఎంపిక చేసినట్లు మంత్రి వెల్లడించారు. అందరి సమష్టి సహకారంతో మండలంలో ఈనెల 12న నిర్వహించబోయే జడ్‌పిటిసి స్థానాన్ని ప్రభుత్వం తరపున ముద్దుకృష్ణారెడ్డిని అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం రాజంపేట ఇన్ ఛార్జి జగన్మోహన్‌రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల ఐకమత్యంతో జడ్‌పిటిసి స్థానాన్ని గెలిపించి నారా లోకేష్‌కు, చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అభ్యర్థికి బి.ఫారం అందజేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

అనుసంధాన రోడ్డును పునరుద్ధరించాలి

- లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు విశ్వనాథరెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనే వీరబల్లి మండలం గడికోట గ్రామ పంచాయతీ వేల్పులమిట్ట నుంచి ఒంటిమిట్ట మండలం చింత రాజుపల్లెకు అనుసంధానంగా పూరాతనమైన రోడ్డును పునరుద్ధరించాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేల్పుల మిట్ట-చింతరాజుపల్లెలకు అనుసంధానంగా అటవీ మార్గంలో పురాతన కాలం నుంచి ఉన్న రోడ్డును 10 కిలో మీటర్ల దూరం పునరుద్ధరించితే 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించే ప్రయాస తప్పుతుందని తెలిపారు. ఒంటిమిట్ట కోదండ రామాలయం నుంచి రాయచోటి వీరభద్రుని ఆలయానికి వెళ్లే యాత్రికులకు దగ్గర దారిగా మారుతుందన్నారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాగాను, జిల్లా కేంద్రంగా రాయచోటిని ప్రకటించిన నేపథ్యంలో ఈ మార్గానికి ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. ఒంటిమిట్ట, నందలూరు, సిద్ధవటం మండలాల నుంచి కడప-రాజంపేట ప్రధాన రోడ్డుపైన ఉన్న మంఠపంపల్లె నుంచి చింతరాజుపల్లె, వేల్పులమిట్ట, గడికోట, వీరబల్లి మీదుగా రాయచోటికి మార్గం చాలా దగ్గరగాను, సులభమైనదిగాను ఉంటుందని ఆయన తెలిపారు. మంటపంపల్లె నుంచి రాయచోటికి 50 కిలోమీటర్ల దగ్గర దూరం కాగలదని తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మంజూ రుకు కృషి చేయాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం : ఎడిఎ

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని పీలేరు, కె.వి.పల్లి మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం, మౌలిక విధానాలపై అవగాహన సదస్సు ప్రారంభించారు. మంగళవారం మండలంలోని దొడ్డిపల్లి రైతు సేవా కేంద్రంలో ప్రారంభమైన ఈ సదస్సు మూడు రోజుల పాటు జరగనుంది. ఈ సందర్భంగా ఎడిఎ వైవి.రమణరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యత, ప్రకృతి వ్యవసాయ మౌలిక విధా నాలకు సంబంధించి వివరించడం జరిగింది. అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న డాక్టర్ పవన్ కుమార్, సుభాషిని సుబ్బరామయ్య వ్యవసాయంలో ఉపయోగిం చవలసిన ఘన జీవనామృతం, ద్రవ జీవనామృతం, బీజామృతం వివిధ రకాల కషాయాలను గురించి తయారు చేసే విధానాన్ని వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఒ శివశంకర్ మండల వ్యవసాయ అధికారిని రమాదేవి, కెవిపల్లె ఎఒ మాధవి కరుణాకర్ అల్తాఫ్ నజీర్ రైతు సేవ కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

రండి..టీ తాగుతూ చర్చించుకుందాం : ఎపిజిఎ

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ నూతనంగా 'టీ తాగుతూ చర్చించుకుందాం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎపిజిఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 5 నుంచి 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఉపఖజానా కార్యాలయ ఆవరణంలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సి అరియర్ వాటిని పట్టించుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు రూ.25 వేల కోట్లు ప్రభుత్వం బకాయి ఉందని, ఈ మొత్తాన్ని ఎలా తీరుస్తారో అర్థం కావడం లేదని తెలిపారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్నా ఏకైక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రాయచోటి తాలూకా అధ్యక్ష, కార్యదర్శి సాయి, సుజిత్ మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను త్వరగా చెల్లించాలని ప్రభుత్వానికి విన్నవించారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు ఓ.సాయికుమార్, కార్యదర్శి సుజిత్ డాల్, తాలూకా ఉపాధ్యక్షులు వేణు, వెంకటేశ్వర్లు, సహాయక కార్యదర్శి రఘు, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రాజా, ఉద్యోగులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీప్రసాద్

19 నుంచి పి4 అమలుకు నిర్ణయం : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

పి4 అమలుకు ఈ నెల 19 నుంచి ప్రభుత్వ శ్రీకారం చుట్టనుందని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పి4 (ప్రభుత్వ-ప్రయివేటు- ప్రజల-భాగస్వామ్యం) కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు మెరుగైన తోడ్పాటు ఇచ్చేందుకు ఉద్యమ స్ఫూర్తితో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి పి4 కార్యక్రమంపై మంత్రులు, కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఒ మధుసూదన్ రావు, సిపిఒ వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికి పి4 కార్యక్రమాన్ని వినూత్నంగా రూపొందించామని చెప్పారు. కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మార్గదర్శులుగా నమోదైన వారు బంగారు కుటుంబాల అవసరాల మేరకు చేయూతను ఇవ్వడం ద్వారా వారు జీవితంలో ఇంకా ముందుకు రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో తలసరి ఆదాయంలో తెలుగు వారు ప్రథమంగా ఉన్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పి4 మార్గదర్శకాలను, విధివిధానాలపై ఒక బుక్లెట్ రూపొందించామని పేర్కొన్నారు. ఈనెల 15 నాటికి పి4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా అనుసంధానం చేయడం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు జిల్లాలో అమలును ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం బంగారు కుటుంబాలుగా నమోదైన వారికి చేయూతను ఇవ్వడం కోసం ఈనెల 15లోగా మార్గదర్శకుల నమోదు పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటీర్‌గానే జరగాలన్నారు. ఎవరిని బలవంతం చేయవద్దని, సాయం చేయాలనే మనసున్నా సమయం లేని వారు ఉంటారని, మనసున్న వారు, మానవత్వం కలిగిన అలాంటి వారిని గుర్తించి పి4 వేదిక ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలను జారీ చేశారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. మంగళవారం రామారావు కాలనీలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం జాఫరున్నిసా, రెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. రామారావు కాలనీలోని స్థానిక సమస్యలను గ్రామస్తుల వద్ద నుండి స్వయంగా తెలుసుకుని, వాటి తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రెయినేజీల మరమ్మతులు, సిసి రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యలు వంటి అంశాలపై ప్రత్యక్షంగా స్పందించారు. పెన్షన్లు అందుకుంటున్న మహిళలు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలనలో గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టుపట్టించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేదేన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను ఏడాదిలోపే అమలు చేస్తూ సంక్షేమ పాలనకు దిశానిర్దేశం చేశారని చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి రూ.13 వేలును జమ చేయడం, విద్యకు భరోసా కల్పించడం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతృత్వంలో పరిశ్రమల పునరాగమనానికి, యువతకు ఉపాధి కల్పనకు ప్రభుత్వ మార్గం సృష్టించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగార్జున బాబు, రామమూర్తి నాయుడు, సహదేవ నాయుడు, బీసీ నాయకులు శ్రీరాములు, అశోక్, జాన్ బాబు, నాయి బ్రాహ్మణ సంఘం మంజునాథ్, మల్లికార్జున నాయుడు, గౌస్ ఆసం, జెసిబి వేణు, మాజీ కౌన్సిలర్ రాధమ్మ, పులి మహాలక్ష్మి, మెప్మా సిఒ భాను ప్రకాష్, ఆర్పీలు శ్రావణి, అలివేలు, పద్మలు పాల్గొన్నారు.



టిబి ముక్త్ భారత్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

టిబి రహిత సమాజం కోసం కృషి

మదనపల్లె అర్బన్ : టిబి రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, టిబిరహిత భారత్‌కు సహకరించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. టిబి ముక్త్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక టిబి యూనిట్ నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే టిబిని గుర్తించి చికిత్స అందిస్తే మరణాలను తగ్గించవచ్చన్నారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులకు దాతల సహకారంతో న్యూట్రిషన్ కిట్స్ అందజేస్తున్నామరి నుకొంన్నారు. కార్యక్రమంలో జిల్లా టిబి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లు ప్రణీత్, వెంకట సుబ్బయ్య, 104 ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ప్రవీణ్, టిబి విభాగం మదనపల్లి సిబ్బంది ప్రభాకర్, శాంతి, వనజ, సుశీల, తరుణ్, సునీత పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పలువురు నాయకుల నివాళులు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు మాజీ సర్పంచ్ ఏఎస్ హుమయూన్, అతని సోదరుడు షాజహాన్ మృతదేహాలకు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎండపల్లి శ్రీనివాసులురెడ్డి నివాళులర్పించారు. బుధవారం వారు పీలేరుకు చేరుకుని స్థానిక తిలక్ వీధిలో మృతదేహాల వద్ద అంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి కంభం సతీష్‌రెడ్డి, జడ్‌పిటిసి రతన శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిపి డాక్టర్ కదిరి వెంకటరామయ్య, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ : ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి పీలేరుకు చేరుకుని హుమయూన్, అతని సోదరుడు షాజహాన్ మృతదేహాలకు నివాళులు అర్పించారు. వారి సోదరులు సలీం, జహంగీర్, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంసి చైర్మన్ పురం రామమూర్తి, టిడిపి మండల పార్టీ కన్వీనర్ వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, మండల కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, నాయకులు శౌకత్, కోడి రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్ఎండి షఫీ పాల్గొన్నారు.



ఉత్తమ కాలేజీగా ఎంపికైన పత్రాన్ని చూపుతున్న ప్రిన్సిపల్ యువరాజ్

'మిట్స్'కు ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాల అవార్డు

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) కళాశాల ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ఆంధ్రప్రదేశ్ విభాగం వారి నుండి ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాల అవార్డు 2024కు ఎంపికైందని యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. విద్యా నైపుణ్యం, పరిశోధనలలో సహకారాలు, మొత్తం సంస్థాగత పరిపాలనలోని ప్రాముఖ్యత కారణంగా ఈ గౌరవం మిట్స్ కళాశాలకు దక్కిందని పేర్కొన్నారు. ఈ అవార్డును ఈ నెల 14న మిట్స్ కళాశాలలోనే జరుగనున్న ఐఎస్‌టిఇ స్టూడెంట్ కన్వెన్షన్, అవార్డు ఫంక్షన్ కార్యక్రమంలో అందజేయనున్నారని తెలిపారు. ఇదే కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కూడా వ్యక్తిగత స్థాయిలో అవార్డులు పొందనున్నారన్నారు. బి.టెక్ (ఇఇఇ) విభాగానికి చెందిన విద్యార్థిని కాగితి భార్గవికి రాష్ట్ర ఉత్తమ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థిగా గుర్తింపు లభించగా, బి.టెక్ (సిఎస్ఇ) విద్యార్థి కార్తీక్ కోవికి ఉత్తమ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విద్యార్థిగా అవార్డు లభించిందని పేర్కొన్నారు. వీరి వినూత్న ప్రాజెక్టులు, సాంకేతికత, ఆవిష్కరణల రంగాల్లో ప్రదర్శించిన ప్రతిభకు ఈ పురస్కారాలు లభించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్‌లు ఐఎస్‌టిఇ ఆంధ్రప్రదేశ్ విభాగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డులకు ఎంపికైన కళాశాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

'ఆదిత్య'లో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె

ఆదిత్య ఇంజినీరింగ్ విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని ఇంజినీరింగ్ విద్యార్థుల కెరీర్ అవకాశాలు అనే అంశంపై ఒకరోజు కెరీర్ మార్గదర్శక కార్యక్రమాన్ని మంగళవారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏస్ అకాడమీ బోధన సిబ్బంది అర్జున్ ఛాబ్రా హాజరై విద్యార్థులకు గ్రాజుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు, రీసెర్చ్ రంగంలో ఉన్న అవకాశాలపై వివరణాత్మకంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థి తన నాలుగేళ్ల ప్రయాణం అనంతరం ఏ మార్గాన్ని ఎంచుకోవాలో ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. గేట్, పిఎస్‌యు, యుపిఎస్‌సి, విదేశీ విద్య ఇవన్నీ అన్వేషించదగిన కెరీర్ మార్గాలని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడు మాట్లాడుతూ కేవలం టెక్నికల్ నైపుణ్యాలకే పరిమితం కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్షిప్, టీమ్‌వర్క్ వంటి మృదు నైపుణ్యాలు కూడా విద్యార్థుల విజయానికి కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య, పరిశోధన, స్టార్టప్స్, ఐటీ రంగం వంటి విభాగాల్లో విద్యార్థులు అవకాశాలు అన్వేషించవచ్చు అని వివరించారు. అందివచ్చే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.వి.వరప్రసాద్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అర్జున్

ప్రమాదంలో పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం

- గ్లౌజులు, మాస్కులు లేకుండానే విధులు
- పట్టని మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రమాదం పొంచి ఉంది. గ్లౌజులు, మాస్కులు, బూట్లు లేకుండానే విధులు నిర్వహిస్తూ తమకు తెలియకుండానే అనారోగ్యం పాలవుతున్నారు. పారిశుధ్య కార్మికులకు కనీస భద్రత కల్పించడంలో నగర పంచాయతీ అధికారులు పూర్తిగా విఫల మయ్యారు. ప్రతిరోజూ పట్టణంలో మురుగునీటి కాలువలలో దిగి మురికినీటిని శుభ్రం చేస్తున్నారు. కార్మికులకు కనీసం మాస్కు గానీ, చేతులకు గ్లౌజులు గాని కాలువల్లో దిగి పనిచేసేటప్పుడు గాజు పెంకులు గుచ్చుకునే అవకాశం ఉన్న వాళ్లకు బూట్లు, మెడికల్ కిట్లు నగర పంచాయతీ అధికారులు మంజూరు చేయకుండా కార్మికులను విస్మరిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడు రోజులు సమ్మెలో పాల్గొన్నప్పుడు ఇఎస్ఐ కార్డులు, ఇపిఎఫ్ హెల్త్ అలవెన్సులు యూనిఫాంలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇన్ని రోజులు గడుస్తున్నా కనీసం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని పారిశుధ్య కార్మికులు వాపోయారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే పారిశుధ్య కార్మికులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుధ్య కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు రక్షణ పరికరాలను అందివ్వాలని కోరుతున్నారు.


గ్లౌజులు, మాస్కులు లేకుండా పనులు చేస్తున్న పారిశుధ్య కార్మికులు

పురిటి బిడ్డ ప్రాణాలు కాపాడిన డాక్టర్ దిలీప్


చిన్నారితో డాక్టర్ దిలీప్, వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల కేంద్రం సుండుపల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్న పిల్లల వైద్యునిగా పనిచేస్తున్న డాక్టర్ దిలీప్‌గుప్తా ప్రాణాపాయస్థితిలో ఉన్న తన 11 రోజుల ఆడబిడ్డ ప్రాణాలను కాపాడారని రాయవరంకు చెందిన సింధు అనే మహిళ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము రాయవరంలో నివాసం ఉన్నామని తెలిపింది. 11రోజులు తమ పాపకు స్నానం చేయిస్తుండగా ప్రమాదవశాత్తు నీరు నోట్లోకి పోయి ఊపిరితిత్తుల్లో వెళ్లిపోవడంతో బిడ్డకు ఊపిరాడక ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిందని తెలిపారు. వెంటనే రాయవరం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళగా అక్కడ వారు సుండుపల్లెకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళమని సూచించారని అన్నారు. వెంటనే సుండుపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చిన్నపిల్లల డాక్టర్ డాక్టర్ దిలీప్‌కు చూపించామని తెలిపారు. ఆయన మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి తమ బిడ్డను కాపాడారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన సుండుపల్లిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు.ఈ ప్రాంతంలో చిన్న పిల్లలకు అనారోగ్యం వస్తే సుదూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థిఇ ఉండేదని ఇప్పుడు ఎటువంటి సమస్యల లేకుండా ఇక్కడే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాను సిద్దంగా ఉన్నానని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని వసతులు ఉన్నాయని ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బును వృధా చేసుకోవద్దని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో తామే ఉన్నతాసుపత్రులకు రెఫర్ చేస్తామ న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దిలీప్‌ను ఆస్పత్రి సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఫతఖానం, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజల చేతిలోనే ప్రభుత్వ సేవలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సేవలను ప్రజల చేతిలోనే అందిస్తోందని ఎంపిడిఒ రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు కలసి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సప్ గవర్నెన్స్ పై ర్యాలీ నిర్వహించే ప్రజలకు అవగాహన కల్పించారు. రెడ్డివారిపల్లిలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో రమేష్‌రమేష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేస్తూ వాట్సప్ గవర్నెన్స్ కార్యక్రమాన్ని తీసుకవచ్చిందన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ మొబైల్ ఫోన్ లోనే 9552300009 నెంబర్ నుంచి ఎపి గవర్నమెంట్ వాట్సప్ ద్వారా సేవలను పొందవచ్చని అన్నారు. దాదాపు అన్ని శాఖలకు సంబంధించిన 200 పైగా ప్రభుత్వ సేవలు వాట్సప్ గవర్నెన్స్‌లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తమ సేవలకు వాట్సప్ లోనే దరఖాస్తు చేసుకొని, వాటి స్థితిగతులను తెలుసుకోవచ్చని సూచించారు. ఇకపై ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించాలని తెలిపారు. పంచాయతీ కార్యద ర్శులు, సచివాలయ ఉద్యోగులు కూడా ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొ న్నారు. **నందలూరు** : దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెచ్చిందని జిల్లా పశు వైద్యాధికారి గుణశేఖర్ పిళ్ళై, ఎంపిడిఒ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. మండలంలోని నాగిరెడ్డి పల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ర్యాలీ మంగళవారం నిర్వహించారు. అనంతరం సచివాల యంలో నిర్వహించిన పి4 గ్రామసభలో వారుమాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు గురించి కలెక్టర్ ఆదేశాల మేరకు మనమిత్ర వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకొని వెళ్లడానికి వీలుగా ఉంటుందని అన్నారు. నాగిరెడ్డిపల్లె, నందలూరు సచివాలయాలలో ఇప్పటివరకు 100 బంగారు కుటుంబాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసేందుకు ట్రస్టులు గానీ గ్రామ పెద్దలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి బండ్లసురేష్‌కుమార్, వెంకటరమణ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.


నిమ్మనపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపిడిఒ, సిబ్బంది

అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వ విఫలం : ఎమ్మెల్యే


బూసిపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం పిటిఎం మండలం, బూచిపల్లి, పెద్దతిప్పసముద్రంలో బాబుష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక బూచిపల్లిలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో వైసిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల పేరిట కూటమి సర్కార్ కోట్లాది రూపా యలు అప్పులు చేసి, ప్రజలపై అధిక చార్జీల భారం మోపుతోందని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలులోను కోతలు విధిస్తోందని దుయ్యబట్టారు. అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. కూటమి నాయకుల బెదిరింపులకు శ్రేణులు భయపడరని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనియెడల ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి మహమ్మద్, జడ్‌పిటిసి శివన్న, నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, సర్పంచులు, జక్కలరామాంజి, గిరీష్, నాగరత్న భాస్కర్ నాయుడు, మాజీ సర్పంచ్ వెంకట్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె


చెత్త సేకరణ కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ, డిప్యూటీ ఎంపిడిఒ

ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని ఎంపిడిఒ రమేష్ బాబు తెలిపారు. మంగళవారం నిమ్మనపల్లిలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజుతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు వారి పరిధిలోని ఒక పల్లెలో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి కార్యక్రమం ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అన్నారు. ప్రభుత్వం కూడా కార్యక్రమంపై ప్రజలకు నేరుగా ఐవిఆర్ఎస్ కాల్స్ చేసి సమాచారాన్ని సేకరిస్తోందని, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. చెత్త సేకరణ విషయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే సంబంధించిన పంచాయతీ కార్యదర్శి, పారిశుధ్య కార్మికులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. కొన్ని పంచాయితీలలో ఇంటింటా చెత్త సేకరణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అటువంటి వారిలో మార్పు రాకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. జిల్లా అధికారులు ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమంపై తరచూ పర్యవేక్షిస్తున్నారని, తగిన విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పరిసరాల పరిశుభ్రతను నిర్వహించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా సూక్ష్మ నీటి సాగు అధికారిణి లక్ష్మీ ప్రసన్న పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఏటిగడ్డ గ్రామంలో రైతులకు శిక్షణా, అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లా వ్యాప్తంగా 14000 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందని తెలిపారు. సాగునీటి సద్వినియోగానికి డ్రిప్ ఇరిగేషన్ చక్కటి మార్గాలని, 5 ఎకరముల లోపల విస్తీర్ణం కలిగిన ఎస్‌సి, ఎస్‌టి రైతులకు వందశాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఇతర ఒసి, బిసి రైతులకు 90శాతం రాయితీ కలదని, 10 ఏకారముల విస్తీర్ణం కలిగిన అన్ని వర్గాల రైతులకు 90శాతం రాయితీ ఉంటుందని, రైతులు రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ ఇరిగేషన్ అవసరమున్న రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో ఆధార్ జిరాక్స్ కాపీ , భూమి పాసుపుస్తకం, ఆన్‌లైన్ 1బితో దరఖాస్తు చేసుకోవ చ్చునని తెలిపారు. అనంతరం జి.మనోహర్ రెడ్డి పొలంలో విక్రయనంత్ర సేవలు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మైక్రో ఇరిగేషన్ పరికరాల నిర్వహణ, నీటి, ఎరువుల యాజమాన్యం పై అవగాహన కల్పించారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతులు అవలంబించి సాగు ఖర్చుల తగ్గించుకొని, నాణ్యమైన అధిక దిగుబడులు పొంది నికరదాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఐడిసి హరినారాయణ, ఎంఐఎఒ వెన్నెల, ఎంఐ సిబ్బంది పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న లక్ష్మీప్రసన్న


సంఘ సభ్యులతో మాట్లాడుతున్న సత్యనారాయణ

రుణ ప్రణాళికలపై అవగాహన

ప్రజాశక్తి-వీరబల్లి

రుణ ప్రణాళికలపై స్వయం సహాయక సంఘాలకు అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన సిబ్బంది సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ తమ జీవనోపాధుల ఏర్పాటుకు ఎంత ఋణం కావాలి, ఎప్పుడు కావాలి అను వివరాలు యాప్‌లో బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈవివరాలు సంబంధించిన బ్యాంక్ మేనేజర్ లాగిన్‌కు వెళతుందన్నారు.సంఘం ద్వారా తీసుకొనే అన్ని లావాదేవీలు ఆన్‌లైన్ ద్వారానే వెలుతాయన్నారు. మండలంలోని అన్ని స్వయం సహాయక సంఘాల సమావేశాలు, పుస్తక నిర్వహణ సక్రమంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు గంగాధర్, వెంకటరమణ, లీగల్ కో-ఆర్డినేటర్ ఆనంద్‌బాబు, స్థానిక ఎపిఎం భాదరవలి, సిసిలు కృష్ణయ్య, సుధాకర్, గంగాధర, నాగేంద్ర, గ్రామ సమాఖ్యల సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం, డిసిఎం చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీలో టిడిపి నాయకులు రైతులు ముప్పాల వెంకటరామరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా రైతులకు అన్నదాత సుఖీభవ కింద మొదటి విడతగా రూ.7వేలు అందించడం హర్షణీయమన్నారు. చంద్రబాబు పాలనలో పేదలకోసం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు, ఉచిత సిలిండర్లు, అన్న క్యాంటీన్, తల్లికి వందనం, నిరుద్యోగులకు మెగా డిఎస్‌సి, పోలీస్ రిక్రూట్మెంట్‌తో ఉద్యోగావకాశాలు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వాసుదేవుడు, చంద్రశేఖర్, మల్లికార్జున, స్కూల్ కమిటీ చైర్మన్ నాగేంద్ర, టిడిపి నాయ కులు వెంకటరాముడు, ఆనంద్, సూర్యకుమార్‌రాజు, రాజశేఖర్, జయరామయ్య పాల్గొన్నారు.


పాఠశాలకు బీరువా, మైక్‌సెట్‌ను అందిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

హైస్కూల్‌కు బీరువా, మైక్‌సెట్ వితరణ

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

వాసవి క్లబ్ రైల్వేకోడూరు వారి ఆధ్వర్యంలో శెట్టిగుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అప్‌గ్రేడ్ హైస్కూల్‌గామార్పు చెందడంతో విద్యార్థుల పెరిగిన దృష్ట్యా పాఠశాలకు అవసరమైన బీరువా, మైక్‌సెట్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమం నందు ఉమ్మడి కడప జిల్లా సహకార డిసిఎంఎస్ చైర్మన్ ఎర్రగుండ్ల. జయప్రకాష్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ పెండ్యాల విజయకుమార్, రీజినల్ చైర్మన్ గాదంశెట్టి సుమన్‌కుమార్, వాసవి క్లబ్ రైల్వే కోడూరు ప్రెసిడెంట్ టి.సత్యనారాయణ, కోశాధికారి టంగు టూరి దశరథ, వాసవి క్లబ్ సభ్యులు కామిశెట్టి బద్రీనాథ్, గోవర్ధన్ రావు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ మధుసూదన్‌రాజు, హైస్కూల్ హెచ్ఎం భాస్కరరావు, ఇన్‌ఛార్జి మాధవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న ఎఎస్ఐ మల్లికార్జున, పోలీసు సిబ్బంది

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-కలకడ

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. మండల కేంద్రంలోని కలకడ పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ ఆదేశాల మేరకు ఎఎస్ఐ మల్లికార్జున సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలని, లేకుంటే అపరాధ రుసుం తప్పక వేయడం జరుగుతుందని హెచ్చరించినట్లు తెలిపారు. కార్లు వివిధ రకాలైన వాహనములు నడుపువారు సీటు బెల్టు, డ్రైవింగ్ లైసెన్సు, వాహనములకు రికార్డులు, కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి, వాహనములను నడపాలని హెచ్చ రించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, ఇందుకు బాధ్యులైన తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తాతయ్య సుబ్బయ్య పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రవీంద్రబాబు

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ప్రతి విద్యార్థి విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక విశ్వ భారతి పాఠశాలలో ట్రైనీ ఎస్ఐ సుష్మితతో కలిసి ఆయన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కడైనా ఆడపిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే పాఠశాల యాజ మాన్యం దృష్టికిగానీ, పోలీసులకు సమాచారమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మగపిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపునప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ట్రిపుల్ రైడింగ్ చేసినట్టు తమ దృష్టికి వస్తే వారిపైన కఠిన చర్యలు తప్పవన్నారు. ట్రైనీ ఎస్ఐ మాటాడుతూ ఎక్కడైనా ఎవరైనా ఆడపిల్లలపై దురుసుగా వ్యవహరించడం, ఆట పట్టించడం లేదా ఆడపిల్లలకు 18 సంవత్సరాలు వయస్సు పూర్తి కాకముందే పెళ్లి చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్.రామచంద్రయ్య , కరస్పాండెంట్ కె.రఘునాధరాజు, హెడ్మాస్టర్ రవీంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులు, సిబ్బందిని విద్యుత్ శాఖ నూతన ఎఇ ముజిమిల్ ఆదేశించారు. మంగళవారం ఆయన ఎఇగా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో సమావేశంలో ఏర్పాటు చేసి ఉద్యోగులకు తగు సూచనలు, సలహాలిచ్చారు. రైతులు, ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. అనంతరం ఎఇని అధికారులు, సిబ్బంది పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం : సిడిపిఒ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని సిడిపిఒ సుజాత పేర్కొన్నారు. మండలంలోని తంబళ్లపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఐసిడిఎస్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు తాపించాలని, తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా అన్నారు. తల్లి పాలు ఆరు నెలల వరకు ఇవ్వాలన్నారు. తల్లిపాలను ఇవ్వడం ద్వారా కేన్సర్ బారిన పడకుండా ఉంటారని తెలిపారు. పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. శిశువుల్లో శారీరపెరుగుదల, రోగు నిరోధకశక్తి పెంపుదలలకు తల్లిపాలు కచ్చితంగా ఇవ్వాలన్నారు. ఆరు నెలలపాటు బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లితో పాటు బిడ్డ కూడా ఆరోగ్యం ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ చంద్రకాంత్ రమణమ్మ, నాగలక్ష్మి, నౌజియా బేగం పాల్గొన్నారు.


తల్లిపాలపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిడిపిఒ, అంగన్వాడీ కార్యకర్తలు

క్రైం కార్నర్

మహిళ అదృశ్యం : పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె


గాయత్రి (ఫైల్ ఫొటో)

మహిళ అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు అందినట్లు ఎస్ఐ తిప్పే స్వామి తెలిపారు. పోలీ సుల వివరాల మేరకు.. రాచవేటి వారిపల్లె పంచాయితీ గుండ్లబురుజు మాలపల్లెకు చెందిన నరేష్ పెయింట్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తు న్నారని అన్నారు. ఇతనికి భార్య సి.గాయత్రి, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం నుంచి తన భార్య ఇంటి వద్ద లేదని ఎక్కడ వెతికినా కనపడలేదని అన్నారు. తన భార్య కనపడలేదని వెతికి పెట్టాలని నరేష్ మంగళవారం స్థానిక స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహిళ ఆచూకీ కోసం విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కలకడలో మరో బాలిక...

కలకడ : బాలిక మిస్సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. మండలంలోని కోన పంచాయితీ గంగిరెడ్డిగారిపల్లి మాదిగ పల్లికి చెందిన గుడిసెల పాటి వెంకటరమణ కుమార్తె ఇంటర్మీడియట్ వరకు చదివి ఇంటి వద్దనే ఉంటున్నట్లు తెలిపారు. ఆదివారం తన చిన్న కుమార్తె కలకడలోని స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతుండగా తన కుమార్తెను చూసి ఇంటికి వెళ్లే సమయానికి పెద్ద కూతురు లేకపోవడంతో చుట్టుపక్కల వెతికిన కుమార్తె ఆచూకీ తెలియకపోవడం వల్ల స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. మిస్సింగ్ అయిన కుమార్తె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తే రేపు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హత్య కేసులో నిందితురాలు అరెస్టు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

హత్య కేసులో పరారీలో ఉన్న నిందితురాలిని తాలూకా పోలీసులు అరెస్టు చేశారు.మంగళవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి మహేంద్ర నిందితురాలి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 అక్టోబర్ 28న జగన్‌కాలనీకి చెందిన స్వర్ణకుమారిని స్థానికంగా ఉంటున్న వెంకటేష్, అతని తల్లి యల్లమ్మ, నీరుగట్టువారిపల్లి గజ్జలకుంటకు చెందిన అనిల్, అతని తల్లి రమాదేవి పతకం ప్రకారం బంగారు నగలు అపహరించేందుకు హత్య చేశారన్నారు. ఈ కేసులో వెంకటేష్, ఎల్లమ్మ, అనిల్ ఇదివరకే అరెస్టు కాగా మరో నిందితురాలు రమాదేవి పరారీలో ఉన్నా రన్నారు. నిందితురాలి ఆచూకీ తెలియడంతో అరెస్టు చేసి రిమాండ్ తరలి స్తున్నట్లు తెలిపారు. సమావేశంలో తాలూకా సిఐ కళా వెంకటరమణ, క్రైమ్ సిఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.


నిందితురాలిని అరెస్టు చూపుతున్న డిఎస్‌పి మహేంద్ర